



# క్షమాపణ మరియు తలవెంట్రుకలు (జట్టు)

కాస్సీ –బ్రెజిల్

బ్రెజిల్‌లోని అమెజాన్ నదిపై ప్రయాణించే "హోప్ ఆఫ్ ది అమెజాన్" అనే తేలియాడే చర్చి ద్వారా నలుగురు వ్యక్తుల జీవితాలు స్పందించబడిన కథలను తెలుసుకుందాము. 2016వ సంవత్సరపు 13వ సబ్బాతు కానుకల ద్వారా తేలియాడే పడవను కొనుగోలు చేశారు. త్రిమాసపు 13వ సబ్బాతు కానుకలను "క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ అర్పణలు" అని కూడా పిలుస్తారు.

1. ఒకరోజు సాయంత్రం అమెజాన్ నదీ తీరప్రాంతంలోని మారుమూలనున్న తన గ్రామం నుండి ప్రజలు తెల్లటి పడవ ఎక్కుచుండుటను జైర్ చూచాడు. ఆ పడవ ఇటీవల నది ఒడ్డున ప్రజలు లోపలికి ఎక్కడానికి కట్టివేయబడి ఉన్నది. ప్రజలు మీటింగ్‌కు వెళ్ళుచున్నారని తెలుసుకొని, తాను కూడా వారితో కలిసి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.

తేలియాడే చర్చియొక్క ప్రధాన హాలులో దాదాపు 150 సీట్లు నిండిపోయాయి. జైర్ కూడా ఒక ఖాళీ సీటు కనుగొని కూర్చున్నాడు. ఆ సాయంత్రం తేలియాడే చర్చికి పాస్టరయిన కాస్సీ, క్షమాపణ అను అంశంను గురించి బోధిస్తున్నాడు.

క్షమాపణ అను అంశము జైర్‌కు బాధ కలిగించే అంశమైయున్నది. అతడు క్షమాపణను కోరుటకొరకు అనేక చర్చీలను సందర్శించాడు. కానీ, ప్రతి చర్చి నాయకుడు జైర్ చేసిన పాపము క్షమించబడదని చెప్పేవారు. జైర్ చిన్నతనంలో మాదక ద్రవ్యాలు తీసుకునేవాడు. అతడు వాటి ప్రభావానికి లోనై ఒక వ్యక్తిని హత్య చేశాడు. ఆ హత్యకు గురియైన వ్యక్తి, జైర్ సోదరుడని చంపాడు. అందుకు ప్రతీకారంగా జైర్ ఆ వ్యక్తిని హత్య చేశాడు. ఇప్పుడు జైర్ వయస్సు 32 సంవత్సరాలు. అతడు దేవుని క్షమాపణ కొరకు ఆరాటపడుచున్నాడు. తన పాపమునకు క్షమాపణ లభిస్తుందని నిరీక్షణ లేకుండానే జైర్ తేలియాడే చర్చికి వచ్చాడు. కానీ, ఆ రాత్రి పాస్టరు కాస్సీ ద్వారా ఎటువంటి పాపమును అయినా దేవుడు క్షమించగలడని విన్నాడు. జైర్ మరుసటి రాత్రి మరియు మిగిలిన రోజులలో మరిన్ని ప్రసంగాలు వినడానికి ప్రతిరోజు వచ్చాడు.

మీటింగుల ముగింపులో, అతడు తన హృదయమును యేసుక్రీస్తుకు సమర్పించుకొని బాప్తిస్మం తీసుకున్నాడు. అతడు క్షమించబడిన మరియు విమోచించబడిన వ్యక్తియై ఉన్నాడు.

2. మరియా :

మరియా తేలియాడే చర్చిని సందర్శించడానికి ఇష్టపడలేదు. కానీ, ఆమె భర్త ప్రతిరోజూ జరిగే మీటింగులకు హాజరయ్యాడు. మీటింగులు ముగియగానే, మరియా భర్త బాప్తిస్మం తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడు మరియా తేలియాడే చర్చికి వెళ్ళాలని నిర్ణయించుకొనెను. ఆమె చివరి మీటింగ్‌కు హాజరయ్యింది.

మరుసటిరోజు, పాస్టర్ కాస్సీ బాప్తిస్మ కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు, తనతో పాటు బాప్తిస్మం తీసుకుంటేనే, తన భర్త బాప్తిస్మం పొందవచ్చునని మరియా ప్రకటించింది. పాస్టర్ కాస్సీకి ఏమి చేయాలో అర్థం కాలేదు. కాబట్టి, ఆయన ప్రార్థించాడు. చివరకు ఆయన మరియాకు మరియు ఆమె భర్తకు ఇద్దరికీ బాప్తిస్మం ఇచ్చాడు. ఆ తరువాత పాస్టర్ కాస్సీ, మరియాను నూతన సభ్యులు అందరూ తీసుకునే "శిష్యత్వ కార్యక్రమం'లో ప్రవేశ పెట్టాడు. ఈ కార్యక్రమంలో తాను తేలియాడే చర్చిలో జరిగిన మీటింగ్‌లలో తాను పాల్గొనలేకపోయిన రోజులలో జరిగిన ప్రసంగముల యందలి బైబిలు సత్యాలను మరియా నేర్చుకొనెను.

ఇప్పుడు మరియా మరియు ఆమె భర్త అమెజాన్ మారుమూల గ్రామంలో చురుకైన మరియు విశ్వాసముగల చర్చి సభ్యులుగా దేవుని పరిచర్యలో పాల్గొనుచున్నారు.

3. జేసనీ :

జేసనీ అనే 38 సంవత్సరాల మహిళ ప్రార్థనా సమావేశం తరువాత పాస్టర్ కాస్సీని కలుసుకొని, "నేను నా చిన్నతనంలో చర్చికి వెళ్ళేదానిని యుక్త వయస్సులో ఉన్నప్పుడు నేను చర్చిని విడిచి పెట్టాను. కాని ఈ రాత్రి నేను చర్చికి తిరిగి రావాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పింది. తేలియాడే చర్చి ద్వారా, దేవుడు మరొక ఆత్మను తన రాజ్యంలో చేర్చుకున్నాడు.

4. పాలో :

పాలో ఎప్పుడూ చర్చికి వెళ్లలేదు. అతని వయస్సు 60 సంవత్సరాలు. పాలో తన భార్యను చర్చికి వెళ్ళకుండా నిషేధించాడు. కానీ, ఆమె ఏదో ఒక

విధంగా నెమ్మదిగా అతనికి తెలియకుండా చర్చికి వెళ్ళేది. అయితే ఆమె ఇంటికి తిరిగి వచ్చాక, పాలోతో పెద్ద గొడవను ఎదుర్కొనేది. తన భర్త ఇక ఎప్పటికీ చర్చికి వెళ్ళడని ఆమె భావించింది.

పాస్టర్ కాస్సీ మరియు అతని బృందం వచ్చినప్పుడు, వారు పాలోతో చర్చి గురించి ఏమీ మాట్లాడలేదు. బదులుగా పాలో దైనందిన జీవితం గూర్చి మరియు అతనికి చేపలు పట్టడంపై ఉన్న ఆసక్తి గురించి వారు మాట్లాడారు. అతడి తలవెంట్రుకలు బాగా పెరిగి ఉన్నందున, అతనికి జుట్టు కత్తిరించడం కోసం వారు అతని ఇంటికి ఒక క్షురకుడిని పంపించారు. పాలో కొండపై భాగంలో నివసించుచున్నాడు కనుక, అతను క్రిందికి రావడం కష్టం.

పాలోకు జుట్టు కత్తిరించిన రోజున, అతడు తేలియాడే చర్చికి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. పడవలో అతడు పాస్టర్ కాస్సీని మరియు అతని బృందంలోని మిగిలిన సభ్యులను కౌగలించుకొని, "మీరు ఎవరు? నాపై శ్రద్ధ ఎందుకు చూపుచున్నారు? నా తలపై ఉన్న వెంట్రుకల సంఖ్య గురించి మీరు ఆందోళన చెందుచున్నారు?" అని ఉద్వేగంగా అన్నాడు.

పాలో మిగిలిన రోజులలో జరిగిన చర్చి మీటింగ్‌లలో పాల్గొన్నాడు. మరియు అతని కుటుంబ సభ్యులందరితో కలిసి బాప్తిస్మం తీసుకున్నాడు. తేలియాడే చర్చి ద్వారా సంపాదించబడిన ప్రతి ఆత్మను బట్టి పాస్టర్ కాస్సీ దేవునిని స్తుతిస్తాడు. "ప్రతి వ్యక్తికి వారి వారి స్వంత కథ ఉంటుంది. అయిననూ దేవుడు మన యొద్దకు ప్రత్యేకమైన వ్యక్తులను పంపుచూ, వారికి తన ప్రత్యేక మార్గంలో నాయకత్వం వహిస్తున్నాడు" అని పాస్టర్ కాస్సీ చెబుతున్నారు.

2016వ సంవత్సరంలో మీరు ఇచ్చిన 13వ సబ్బాతు కానుకల ద్వారా "హోప్ ఆన్ ది అమెజాన్" అని పిలువబడే తేలియాడే చర్చి కొనుగోలు చేయబడింది. దీనిని "క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ సమర్పణ" అని కూడా పిలుస్తారు.

ఈ త్రిమాసపు 13వ సబ్బాతు ప్రాజెక్టుల కొరకు మీ ప్రార్థనలతో పాటు, మీ కానుకలు సమర్పించుట ద్వారా బ్రెజిల్, చిలీ దేశాలలో యేసుక్రీస్తు రాకడను గూర్చిన నిరీక్షణను ప్రజలతో పంచుకొనగలము.

–ఆండ్రూ మెక్ ఛెస్‌నీ